నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
15 అక్టోబర్
2025




# కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

**మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**

**పార్టీలు మారే స్వభావం కాదు ప్రజాసేవ చేయడమే నా నైజం**

**మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం**

**భూకబ్జాకు పాల్పడినట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధం**

**మాజీ వైస్ చైర్మన్ షాహెద్**

**కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి మేము సహకరిస్తాం**



**కల్వకుర్తి, అక్టోబర్ 14 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలని కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, ఎడ్మ సత్యం లు అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, ఎడ్మత్యం లు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మునిసిపాలిటీ చైర్మన్లు అవినీతికి పాల్పడ్డారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మేము మున్సిపల్ చైర్మన్ గా వ్యవహరించిన 10 సంవత్సరాల పాలనలో, మా హయాంలో ఆక్రమణకు గురైన మున్సిపాలిటీ కి చెందిన స్థలాలను అక్రమార్కుల ఆధీనం నుంచి మున్సిపాలిటీ ఆధీనంలోకి తేవడానికి మేము సిద్ధంగా ఉన్నాం, మీరు పది సంవత్సరాలు సర్పంచులుగా వ్యవహరించిన సమయంలో ఆక్రమణకు గురైన గ్రామపంచాయతీ ప్లాట్లను వెనక్కి తేవడానికి సిద్ధమేనా అని సవాలు చేశాడు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకున్నే స్వభావం మాది కాదు, ప్రజాసేవ చేయడమే ప్రజాసేవ చేయడమే మా నైజం అని హితవు పలికారు. పది సంవత్సరాలు కల్వకుర్తి సర్పంచులుగా అధికారంలో కొనసాగిన మీరు మీ హయాంలో జరిగిన అవినీతిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికే దొంగే దొంగ అన్నట్టు ఉంది మీ వ్యవహారం అని ఎద్దేవా చేశారు. అర్థం పర్థం లేని ప్రెస్ మీట్ లు పెట్టి నిరాధారణ ఆరోపణలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా కల్వకుర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడానికి మేము సహకరిస్తామని తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలాలు అన్యక్రాంతం కాకుండా, అన్యక్రాంతమైన స్థలాలను కాపాడడానికి మీతో కలిసి పోరాటం చేయడానికి మేము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని సందర్భంగా వారు పేర్కొన్నారు.

**భూకబ్జాకు నేను పాల్పడితే ఏ చర్చకైనా సిద్ధం : కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షాహెద్**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 57/A/2 సర్వే నెంబర్ గల లేఔట్ లో 5 ప్లాట్లు తాను కబ్జా చేసినట్లు కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్లు బృంగి ఆనంద్ కుమార్,సుదర్శన్ రెడ్డి,లు ఆరోపించడం సరైంది కాదని అన్నారు. సర్వేనెంబర్ 57/A/2 లో గల నా సొంత భూమి మూడు ఎకరాలను 2009 సంవత్సరంలో చీల రాములు సయ్యద్ సుజాథ్ అలీ లకు విక్రయించడం జరిగిందన్నారు. చీల రాములు, సయ్యద్ సుజాథ్ అలీ లు సర్వే నెంబర్ 57/A/2లోని మూడు ఎకరాల భూమిని 2010 సంవత్సరంలో లేఅవుట్ చేసి ప్లాట్లుగా విక్రయించారని తెలిపారు. గ్రామ పంచాయతీకి ఐదు ప్లాట్ల ను జిపిఏకు చేశారన్నారు. గ్రామపంచాయతీకి జిపిఏ చేసిన ప్లాట్లు అక్రమణకు గురవుతున్నావని తెలుసుకొని అన్యక్రాంతం కాకుండా నెల రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశానని మాజీ వైస్ చైర్మన్ షాహెద్ అన్నారు. పది సంవత్సరాలు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఉన్న నేను నా హయాంలో అవినీతికి పాల్పడినట్లు రుజువైతే గుడిలో, మసీదులో ప్రమాణం చేయాడానికి నేను సిద్ధం, నువ్వు సిద్ధమా అని సవాల్ విసిరాడు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ లు సూర్యప్రకాశ్ రావు, సైదులు గౌడ్, బోజిరెడ్డి, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మనోహర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నూనె శ్రీను,కిషోర్, రామకృష్ణ మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

**మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్**



**కల్వకుర్తి, అక్టోబర్ 14 (నినాదం) :** ప్రజాస్వామ్య దేశంలో ఓట్ల చోరీ ప్రమాదకరమని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయకుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు చోర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటు చోరీకి వ్యతిరేకంగా మంగళవారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలో 100 మందితో సంతకాల సేకరణ నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓట్లు చోరీ ప్రమాదకరమని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా తమకు నచ్చిన పార్టీ ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఓటును వినియోగించుకుంటే, కొన్ని పార్టీలు దొంగ చాటుగా ప్రజల ఓటును చోరీ చేయడం బాధాకరమన్నారు. దేశంలో బిజెపి పరిపాలన వచ్చాక ప్రజలు ఓటును బిజెపి చోర్ చేస్తూ అధికారంలోకి రావడం జరిగిందని ఏఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ ఆధారాలతో భారత ఎలక్షన్ కమిషన్ కు పలుమార్లు ఆధారాలతో సమర్పించినప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం చర్య లు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మార్చాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేశి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు తలసాని లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు నిజముద్దీన్, తలసాని జిత్తు రెడ్డి, దస్తగిరి, దున్న భాస్కర్, సుధాకర్ రెడ్డి. భారతమ్మ, మేకల పండు, పల్స జంగయ్య గౌడ్, దున్న రామాంజనేయులు,మేకల స్వామి, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

**ఖమ్మం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ**



**ఖమ్మం, అక్టోబర్ 14(నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ నాయకులు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. దివంగత నేత మాగంటి గోపినాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి..నాకు అయనతో వ్యక్తిగత సంబంధం ఉంది అయన మరణం తీరని లోటుని అన్నారు.ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కరోనా వచ్చి అందరు బయపడుతుంటే గోపినాథ్ అయన కార్యకర్తలతో ఖమ్మం వచ్చి కార్పొరేషన్ ఎన్నికల్లో పనిచేసి గెలుపు కొరకు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు..ఈ ఉప ఎన్నికల్లో మనం కూడా కష్టపడి పనిచేసి మాగంటి గోపినాథ్ సతీమణి సునీత ని గెలిపించి రుణం తీర్చుకోవాలని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు విసుగుచెంది మరలా కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన దొంగ హామీలు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బందు,నిరుద్యోగ భృతి,4వేల పెంక్షన్,ప్రతి మహిళకు 2500,ఆడపిల్లలకు స్కూటీలు, కల్యాణలక్ష్మితులం బంగారం ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతుందని ఈ విషయాలన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అర్జెసీ కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డీప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్,మండల అధ్యక్షులు వీరు నాయక్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,కార్పొరేటర్లు చిరు మామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు,కూరాకుల వలరాజు,బుడిగం శ్రీను, పసుమర్తి రామ్మోహన్,,జ్యోతి రెడ్డి,రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, ముక్కాల రాజేష్, దనాల శ్రీకాంత్, చైర్మన్ భారతి రాణి,కొల్లు పద్మ, షకీనా, శంసు ద్దీన్,పల్లా రాజశేఖర్ మాజీ సర్పంచ్ హరిప్రసాద్,మెంటం రామారావు,చెరుకూరి ప్రదీప్, లక్ష్మణ్ నాయక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**38 సంవత్సరాలకు కలుసుకున్న బాల్య స్నేహితులు**

**బాల్య మిత్రులను కలుసుకున్న డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణ రెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 14 (నినాదం):** 1987 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ బాల్యమిత్రులు దాదాపు 38 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్.పి. హెచ్.ఎస్)1987 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. ఉన్నత చదువులు,చదువుకొని టీచర్లు,పోలీసులు, డాక్టర్లు,బిజినెస్ మ్యాన్,లు ఎంపీటీసీలు, సర్పంచులు, గవర్నమెంట్ ఎంప్లాయిస్,గా ఉన్నత స్థానాలలో నిలదొక్కుకొని సర్వీస్ చేస్తూ జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఒకరిపైన ఒకరు ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

# కార్మికుల సమస్యలపై కథనరంగమై కదులుదాం

**ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు.**

**జవహర్ నగర్, అక్టోబర్ 14 (నినాదం):** భవన నిర్మాణ కార్మి కుల సమస్యలపై కథనరంగమై కదులుదామని ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తరలిరావాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో మంగళవారం కరపత్రాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివబాబు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ పథకాలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం విరమించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒక కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కార్మికుల సమస్యలపై కథనరంగమై కదులుదాం

**ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు**




**జవహర్ నగర్, అక్టోబర్ 14 (నినాదం):** భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై కథనరంగమై కదులుదామని ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తరలిరావాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో మంగళవారం కరపత్రాలను పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివబాబు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ పథకాలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం విరమించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒక కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెదిరించడంతో మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య



**కోదాడ, అక్టోబర్ 14(నినాదం):** బెదిరించడంతో మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... ఖానాపురం గ్రామానికి చెందిన మృతుడు అయినా, ఆటో డ్రైవర్ గా పనిచేసే బొడ్డు వెంకటేష్ అను అతను తను పనిచేసే యజమానురాలితో సన్నిహితంగా ఉంటున్నాడనే అనుమానంతో, ఆమెతో గతంలో సన్నిహితంగా ఉండే గుడిబండ గ్రామానికి చెందిన కొండ గోపి అనే వ్యక్తి సోమవారం రాత్రి 8 గంటల సమయంలో కోదాడలోని కేఎస్ అపార్ట్మెంట్ వద్ద కు వచ్చి మృతునితో గొడవపడి కొట్టి చావు చావు అని పదేపదే తిట్టి, ఉదయం వరకు చావనట్లయితే నా చేతిలో ఘోరమైన చావు చస్తావని బెదిరించి తన యొక్క మొబైల్ ఫోన్ లాగేసుకొని వెళ్లినట్లుగా తెలిపారు. మనస్థాపం చెంది మృతుడు ఖానాపురం గ్రామంలోని వారి యొక్క సొంత ఇంట్లో రేకుల కింద గల ఐరన్ రాడ్డుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్లుగా ఎస్ఐ తెలిపారు . మృతుడు తండ్రి వీరయ్య దరఖాస్తు మేరకు గోపి పై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం



**దమ్మపేట, అక్టోబర్ 14(నినాదం):** మండల పరిధిలోని పార్కలగండి గ్రామంలో విధ్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. విధ్యుత్ సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఈ నందయ్య మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. అందరూ కెపాసిటర్లు బిగించుకో వాలని, దీని ద్వారా విద్యుత్ ఆదా తో పాటు నీటి లభ్యత ఎక్కువ ఉంటుందన్నారు. వీలైనంత వరకు ఆటో స్టాటర్ల వినియోగం తగ్గించాలని సూచించారు. విధ్యుత్ సమస్యలు వస్తే సొంతంగా రిపేర్ చేయకుండా ఫోన్ చేసి తమకు తెలియపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ వెంకటరత్నం, ఏఈ సాయికిరణ్ , సబ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోయ్యల అచ్యుతరావు, రైతులు తదితర పాల్గొన్నారు.

# ఇరుకు సందుల జగిత్యాలకు వీళ్ళే లీడర్లు..!

**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 14 (నినాదం) :** తాలూకా కేంద్రంగా ఉన్న జగిత్యాల జిల్లా కేంద్రమైంది. జగిత్యాల మున్సిపాలిటీ ఏర్పడి 65 దాటింది. జిల్లా కేంద్రం ఇప్పటికీ ఇరుకు సందులతోనే కొట్టుమిట్టాడుతుంది. పెద్దాయన తాటిపర్తి జీవన్ రెడ్డి ది 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం. 25 సంవత్సరాలు ప్రతిపక్ష ఎమ్మెల్యే గానే ఉన్నారు. ఈయన తర్వాత ఎల్ రమణ 35 సంవత్సరాలలో అనేకసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేశారు. జగిత్యాలలో మార్పు లేదు. అవే ఇరుకు సందులు.. మురికి కాలువలు.. జగిత్యాల నియోజకవర్గం ప్రజలు విద్యావంతుల కారా..? చైతన్యం లేదా..? తెలుగు రాష్ట్రాల్లో జగిత్యాల ఒక ప్రత్యేక స్థానం. ఈ ప్రాంత ప్రజలకు చైతన్యం ఎక్కువ తిరుగుబాటుతనం నేర్పిన గడ్డ. భూస్వామి పెత్తందారుల అణిచివేతను నిరసిస్తూ జైత్రయాత్ర సాగిన చరిత్ర జగిత్యాలది. ఏళ్ల తరబడి ఓటు వేసి గెలిపించిన ప్రజా ప్రతిని ధులు జగిత్యాల పట్టణ ప్రజలకు ఏం చేశారు..? ఈ విషయం సీనియర్ నాయకులు జీవన్ రెడ్డిని అడిగితే చాలా చేశానని చెప్పారు. 30 ఫీట్ల యావర్ రోడ్డును 60 ఫీట్లు చేయడం ఒక రూపాయి నష్టపరిహారం లేకుండా రోడ్డు విస్తరణ చేసే ప్రజాప్రతినిధి ఇంకా తెలుగు రాష్ట్రాల్లో పుట్టలేదని గొప్పగా చెప్తారు. వ్యవసాయ కళాశాల తెచ్చాను. ఇంజనీరింగ్ కళాశాల తెచ్చాను. ఈ ప్రాంత యువకులకు వృత్తి విద్యా కోర్సుల కోసం మ్యాక్ పెట్టాను బైపాస్ రోడ్డు వేశాను కొల్లాపురం బాగానే చెప్పారు. మరి పట్టణంలో ఇప్పుడు ఇంకా ఇరుకు సందులు ఎందుకున్నాయి .? జగిత్యాలకు మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పథకాన్ని దారి మళ్లించింది ఎవరు..? ఈ ప్రశ్నలకు సమాధానం రికార్డులు చెప్తాయి.. ఇక రెండవ లీడర్ ఎల్ రమణ ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన జగిత్యాల మున్సిపాలిటీ తీరు మారలేదు.. రోడ్ల విస్తరణ జరగలేదు. ఆంధ్ర పార్టీలో కీలకంగా వ్యవహరించిన జగిత్యాలకు ప్రయోజనం కొనగూరలేదు . పైగా పట్టణ ప్రజలకు మిగిలిన ఏకైక మినీ స్టేడియం అయితే ను ఇరు.కు గా చేసిన ఘనత ఎల్ రమణ కే దక్కుతుంది. ఏళ్ల తరబడి ఎల్ రమణ కు జీవన్ రెడ్డికి మధ్య విభేదాలు ఉండడంతో ఇద్దరు ప్రజా ప్రతినిధులు పంతాలకు పోయి పట్టణ ప్రజలకు తీవ్రంగా నష్టాన్ని మూటగట్టించారు. ఎల్ రమణ శకం కనుమరుగయింది. తెరమీదికి బిఆర్ఎస్ వచ్చింది రాష్ట్ర ఏర్పడింది అనూహ్యంగా కంటి వైద్య నిపుణులు సంజయ్





కుమార్ ఎమ్మెల్యే అయ్యారు. వైద్యులు అనగానే సర్వసాధారణంగా అందరు చెప్పేది ఒక అంశం రోగిని చూడడం మందులు ఇవ్వడం బిల్లు తీసుకోవడం. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏడేళ్ల పదవి కాలంలో చేస్తున్నది ఇదేనట.?. టిఆర్ఎస్ దుర్మార్గమైన పరిపాలనలో జగిత్యాల మున్సిపాలిటీ ఒక దిక్కుమాలిన మున్సిపాలిటీగా పేరు తెచ్చుకుంది. దీనికి గత ఏడేళ్లుగా నాయకత్వం వహిస్తున్నది ఎమ్మెల్యే సంజయ్ కుమార్. మున్సిపల్ అవినీతిలో మార్పు రాలేదు అవినీతికి కాపలా ఉన్న లీడర్ ఎవరు? స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన 70 కోట్లను ఎమ్మెల్యే పట్టణ వార్డుల్లో సీసీ రోడ్లు వేస్తున్నారు. ఇరుకు సందుల్లో సీసీ రోడ్లు వేసి ఓట్లు దండుకునే ప్రయత్నం ముమ్మరంగా సాగుతున్నదనే. విమర్శలున్నాయి. మరి సెట్ బ్యాకు ల సంగతేంటి..? తాటిపర్తి జీవన్ రెడ్డి 30 ఫీట్లను 60 ఫీట్లుగా విస్తరించి ప్రభుత్వానికి ఒక్క రూపాయి నష్టం లేకుండా రోడ్డు విస్తరణ చేశారని గంట పదంగా చెప్తున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్ కుమార్ ప్రభుత్వ కార్యాలయాలను సెట్ బ్యాక్. చేసి చేతులు దులుపుకున్నారు. యావ రోడ్ విస్తరణ పూర్తిగా ఎవరు చేస్తారు..? ఈ బాధ్యత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దా..? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దా..? ఇది పట్టణ ప్రజలు అడుగుతున్న ప్రశ్న. ఇవన్నీ గాలికి వదిలేసి స్థానిక సంస్థల బీఫాం పంచాయతీ . ముందట ఏసుకొని ప్రజల దృష్టిని మళ్లించే కార్యక్రమాన్ని చేస్తున్నారు . మునిసిపాలిటీలో స్కాం తెరమీదకి వచ్చినప్పుడు కలెక్టర్ నుంచి కమిషనర్ వరకు హడావుడి చేసి వదిలేస్తారు. ఆ తర్వాత విచారణ ఉండదు చర్యలు ఉండవు ఈ అవినీతి మున్సిపాలిటీ వెనుక ఉన్న ప్రజా ప్రతినిధి ఎవరంటే చాలామంది ఎమ్మెల్యే అంటారు. నెలకు 9 లక్షలు డీజిల్ బిల్లు చూపించి మరుసటి నెలలో 13 లక్షల ఖర్చు చూపించిన అధికారులు ఎవరూ పట్టించుకోరు. ఇదే జగిత్యాల మున్సిపాలిటీ వైభవం.! ఓటు బ్యాంకు రాజకీయాలతో నోట్లు కుప్పేసుకుంటున్న పరిస్థితుల్లో తేటతెల్లంగా కనిపిస్తున్నాయి. 40 ఏళ్ల రాజకీయ నిజాయితీ కార్యకర్తలకు. పట్టణ అభివృద్ధికి మేలు చేయక పోగా స్వీయరక్షణలో పడ్డారు. జీవన్ రెడ్డి పరిస్థితి మగోడికి కూడా రావద్దనే చర్చ ముమ్మరంగా వినిపిస్తుంది.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ

15 అక్టోబర్ 2025




## సరస్వతి నిలయాలు గ్రంథాలయాలు

**కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి**

**కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్ బహుకరణ**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్14(నినాదం):** గ్రంథాలయాలు సరస్వతికి నిలయాలని విజ్ఞానం అందించే గ్రంథాలయాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు గ్రంథాలయానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైడ్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని అలా చేరటానికి నేడు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వాటి అభివృద్ధిలో భాగంగా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి ఆధ్వర్యంలో ఇలాంటి బహుకరణలు ద్వారా పాఠకులకు మేలు జరగాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథ నిర్వాహకురాలు .రుక్మిణి,కొల్లి ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ రూప్లనాయక్, యూత్ కాంగ్రెస్ లీడర్ సన్నీ విద్యార్థినీ విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నియోజకవర్గానికి రూ.10.62కోట్ల ఈజీఎస్ నిధులు

**కూనంనేని కృషితో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు**

**త్వరలో పనులు ప్రారంభించి రహదారుల సమస్యను పరిష్కరిస్తాం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్14(నినాదం):** వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నిర్మించిన గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు ప్రజలకు అందుబాటులోకి రాగా, మరికొన్ని రహదారులు నిర్మాణ దశల్లో వున్నాయి. ఇటీవల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకంలో నియోజక వర్గానికి మరో రూ.10.62కోట్లు మంజూరయ్యాయి. నియోజకవర్గంలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ రాధారుల నిర్మాణంపై ప్రేత్యేక దృష్టి సారించడం జరిగిందని, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి వసతి వంటి సమస్యలపై ప్రేత్యేక దృష్టి సారించి దశలవారీగా పరిస్కరిస్తున్నామన్నారు. గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో యనభైశాతంమేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, తాజాగా విడుదలైన రూ.10.62కోట్లతో మిగిలిన పనులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తమన్నారు. త్వరలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కూనంనేని తెలిపారు.

## రామవరం మైనార్టీ కమిటీ ఎన్నిక



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్14(నినాదం):** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరంలో కాంగ్రెస్ ముస్లిం వార్డ్ కమిటీలు వేశారు. కార్యక్రమం కొత్తగూడెం కాంగ్రెస్ ముస్లిం టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా బక్ష్ ఆధ్వర్యంలో 9వ వార్డు ప్రెసిడెంట్ ఎండి రహీం వార్డు ప్రెసిడెంట్, వార్డు కమిటీని ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా పైజుద్దీన్, ఎస్ కే బాజీ బాబా, జనరల్ సెక్రెటరీ, సంపత్ కుమార్ సెక్రెటరీ, బి కళావతి ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐఎన్టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ విచ్చేసి నూతనంగా ఎన్నుకున్న కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. వార్డు ప్రెసిడెంట్లకు కొన్ని సూచనలు చేసి పార్టీ ఆదేశాలతో అందరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని, అందరితో కలిసిమెలిసి ఉండాలన్నారు. అనంతరం ఎండి ఖాజా బక్ష్ అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీం, 9వ వార్డు ప్రెసిడెంట్ ఎండి రహీముద్దీన్, పదో వార్డ్ ప్రెసిడెంట్ ఎండి అబ్బాస్, 13వ వార్డు ప్రెసిడెంట్ ఎండి అల్లా బాక్స్, పదో వార్డ్ జనరల్ సెక్రెటరీ అంజాత్ ఖాన్, కొత్తగూడెం కాంగ్రెస్ మైనార్టీ టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కైరుల్లా ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గుడివాడ సీతారామరాజు, పోశం శ్రీను మల్లారపు కొమరయ్య రాజ్ కుమార్ మల్లం పురుషోత్తం రేవంత్ నగేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠినచర్యలు



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం గ్రామంలో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేస్తూ ఆక్రమించడానికి ప్రయత్నించారని విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్.ఐ ప్రసాద్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు వెంటనే బారుగుడెం చేరుకొని ప్రభుత్వ భూమిలో సర్వే నిర్వహించి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిని వదిలే ప్రసక్తే లేదని ఆక్రమణలను తొలగించడమే కాకుండా, పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయబడతాయని హెచ్చరించారు ఈ సర్వే లో మండల అదకారులు, సిబంది పాల్గొన్నారు.

## ఏఐసిసి ఇన్చార్జ్ మహేంద్ర జీని కలిసిన మండల కాంగ్రెస్ బృందం



**పాలేరు అక్టోబర్14( నినాదం):** ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు నియమకం కోసం ఏఐసీసీ నియమించిన ఇంచార్జ్ శ్రీ మహేంద్రన్ జీని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ మంగళవారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం అమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఖమ్మం రూరల్ మండలం తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ నాయకుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ మండల కాంగ్రెస్ బృందం పాల్గొని ఏఐసీసీ నియమించిన ఇంచార్జ్ శ్రీ మహేంద్రన్ జీ కి కలిసి జిల్లా అధ్యక్ష పదవిపై వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భానోత్ రంగా నాయక్ రామావత్ వెంకన్న నాగరాజు గుగ్గిళ్ళ అంబేద్కర్ బోడ నగేష్ బోడ రమేష్ గూగులోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం

**ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు లోగోను**

**ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14 (నినాదం) :** నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్ అని, దేశ అభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరి అని, వారి పాత్ర ఎంతో కీలకమని విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే, మహాసభల ఆహ్వాన సంఘం ఛైర్మన్ పి. సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాలో నవంబర్ 20 నుంచి 22 తేదీల్లో జరిగే ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు లోగోను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానవీయ విలువలు ఇచ్చే సాధన విద్య అని అన్నారు. ఆ విద్య ద్వారానే దేశ అభివృద్ధికి బాటలు వేయవచ్చని దీనికి సాధకులు విద్యార్థులని, దేశ అభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరి ఉండాలని అన్నారు.నేడు సమాజంలో జరుగుతున్న మార్పులను విద్యార్థులు గమనించాలని విద్యార్థులు కూడా రాజకీయాల్లోకి వచ్చి అవినీతి, అన్యాయాలపై ఉద్యమించాలని, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ పోరాటాలు అభినందనీయమని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో నవంబర్ 20– 22 తేదీల్లో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు జరగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే, మహాసభల ఆహ్వాన సంఘం ఛైర్మన్ పి. సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నగేష్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పి.సుధాకర్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధపట్టు వేణు రాజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా కార్యదర్శి రఘురాం,జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభోద్ పాల్గొన్నారు.

## సకల సౌకర్యాలతో సమీకృత మండల కార్యాలయాల నిర్మాణం

- **సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ మ్యాప్ పరిశీలించిన కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 14:(నినాదం):** సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ భవనాల నిర్మాణ మ్యాప్ లను పరిశీలించి, ఆర్ అండ్ బీ అధికారులు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, భవనాలు, కావాల్సిన వసతుల నమూనా తయారు చేయాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు, ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. మండల కార్యాలయ సముదాయానికి అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో పొందుపర్చాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ తాగునీటి ట్యాప్ఉం డాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్బీ డిఇ భగవాన్, ఏఇ కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్

# కఠినంగా అమలు

**అదనపు కలెక్టర్ శ్రీజ**

**క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై సమావేశం**



**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 14(నినాదం):** క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ క్రింద జిల్లాలో అనుమతులు, రెన్యువల్స్ కోసం వచ్చిన దరఖాస్తులలో ఆమోదించినవి, తిరస్కరించిన, పెండింగ్ లో ఉన్న వాటిపై వైద్య అధికారులతో సమీక్షించారు. క్లినికల్ఎ స్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఆసుపత్రులను సీజ్ చేసిన తర్వాత కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులలో సరైన ఆధారాలతో కౌంటర్ దాఖలు చేయాలని అధికారులకు తెలిపారు. కౌంటర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి, సిపి, లా అండ్ ఆర్డర్ డిసిపి అభిప్రాయం తీసుకుని పక్కాగా ఉండేలా దాఖలు చేయాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాల కొనుగోలు నిబంధనల ప్రకారం జరగాలని, పరికరాలను నేరుగా నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని, పెద్ద యంత్రాలు కొనుగోలు ఈ ప్రొక్యూర్ మెంట్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అదనపు డీసీపీ ప్రసాదరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందునాయక్, ఐఎంఏ అధ్యక్షులు డా. రెహానా బేగం, ప్రోగ్రాం అధికారులు వెంకట రమణ, రామారావు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం యూత్ కమిటీ పాటుపడాలి





నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు

**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 14 :(నినాదం):** నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం టౌన్ యూత్ కమిటీ నాయి బ్రాహ్మణుల సంక్షేమాభివృద్ధి కోసం పాటుపడాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం నగరంలోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో మంగళవారం నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం టౌన్ యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం టౌన్ యూత్ ప్రెసిడెంట్ గా అద్దంకి రవి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా గుండ్లపల్లి నరేష్, సురభి కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గా జూలూరు మహేష్, జనరల్ సెక్రెటరీ గా దోమకొండ మధు, సెక్రటరీ గా ఆలేటి రవితేజ, యూత్ కోశాధికారిగా జూలూరి నాగరాజు, యూత్ ప్రచార కార్యదర్శిగా యలమందల నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, నగర కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకరణ





**పాలేరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు**

**పాలేరు అక్టోబర్14( నినాదం):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది.ఏఐసీసీ ఆదేశాల మేరకు,పీసీసీ సూచనల ప్రకారం మంగళవారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ. జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగాయి.ఉదయం ఏదులాపురం,మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో ఉన్న అమ్మ ఫంక్షన్ హాల్లో ఖమ్మం రూరల్,మండలం,ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం మండలాల బ్లాక్ కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. పార్టీ భవిష్యత్ దిశ,క్రమశిక్షణ, నాయకత్వం అవసరాలపై నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. మధ్యాహ్నం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్.ఫంక్షన్ హాల్లో,నేలకొండపల్లి,కూసుమంచి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మరో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్ర జీనీ, పీసీసీ అబ్జర్వర్లు పాల్గొని నాయకులతో సమీక్ష జరిపారు.అభిప్రాయ సేకరణ అనంతరం పరిశీలకులు మాట్లాడుతూ.డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ,ఆమోదయోగ్యమైన,పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు.పార్టీ ఐక్యతను కాపాడుతూ త్యాగం చేసిన,ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు.జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు.ఈ సమావేశాల్లో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి..

# నిరంతరం కృషి చేస్తా

- **కార్పొరేటర్ శ్రావణ్**



**అల్వాల్, అక్టోబర్ 14 (నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు. డివిజన్లోనిబలరాం నగర్ లో 10 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ దశలవారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని అన్నారు. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం. ప్రణాళిక లోపం వల్ల పనులు సాంక్షన్ అయినవి కూడా బడ్జెట్ వృధా అవ్వడం జరుగుతుందన్నారు, అధికారులు బాధ్యతతో పని చేయాలి అన్నారు. ఉత్తమ్ నగర్ నుంచి ఏ.వో.సి సెంటర్ పోయే దారిలో పలువురు వాహన దారులు పడిపోవడం చూసిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, వెంటనే తన డివిజన్ లో ఉన్న బి టి రెడీ మిక్స్ బండిని పిలిపించి కొన్ని గుంతలు పూడ్చడం జరిగింది.మరిన్ని బీటీ బండ్లు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిహెచ్ఎంసి అధికారులు ఏ. ఈ నవీన్, రమేష్ మరియు కాలనీవాసులు హిమావంత్, రఘువీర్ సింగ్, వెంకటేష్ గోపాల్ సింగ్, ప్రశాంత్, రాము, సౌబగ్యలక్ష్మి, అమ్ములు, సుబ్బారావు, విజయేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత కోసం కఠినచర్యలు

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

**బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 14:(నినాదం):** బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎంమంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంపై, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం క్రింద ప్రైవేటు పాఠశాల యజమానులు వారి పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని, విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం, విద్యార్థులను బయటకు పంపడం వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యజమానులతో సమావేశమై పిల్లలను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు.విద్యారంగంపై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, బకాయిల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ క్రింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులను దృష్టిలో ఉంచుకొని పిల్లలను ఇబ్బంది పెట్టకూడదనే నిబంధన ఉంటుందని అన్నారు. పిల్లలను బయటకు పంపడంపై తీవ్రంగా పరిగణించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా హక్కు చట్టం నిబంధనలను కలెక్టర్ లు పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ పిల్లలను అవసరమైతే మరో బెస్ట్ అవైలబుల్ స్కూలుకు వెంటనే బదిలీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీక్ష లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దసరా తర్వాత పిల్లల అటెండెన్స్ గమనించాలని, సంబంధిత పాఠశాల యజమానులతో చర్చించి పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ పరిపాలన అధికారి ఏ. నారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.